Regd No. M. 1118

సంపుటం 49 సంచిక 227

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

మంగళవారం 20-11-1962 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 4 పుటలు 7 నయాపైసలు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

సంవత్సరం చందా	...	13 00
అర్ధ సంవత్సరం చందా	...	6 50
విడి ప్రతి	...	25

భారతి (సాహిత్య మాసపత్రిక)

సంవత్సరం చందా	...	12 00
అర్ధ సంవత్సరం చందా	...	6 00
విడి ప్రతి	...	1 00

30/836

కమ్యూనిస్టు చైనా మర్మాలమీద కమ్యూనిస్టు నీడ పడకుండా అర్థం చేసుకోవాలి. ప్రయోజనకరమైన గ్రంథం

'భూలోక స్వర్గం' వెల: రు. 3-8-0

(అక్షర రత్నాల కమ్యూనిస్టు మానిఫెస్టో)

రచన: శ్రీ. సి. కొండయ్య, ఎం.ఎల్.ఎ.

కొనుగోలు: నిత్యలా పబ్లిషర్స్, 97, సంతపేట, నెల్లూరు.

నీఫా లోపలంగ్ తోపాటు నీలాకనుమకూడా చైనా వశం: ప్రధాని ప్రకటన

లడక్‌లో చుసుల్ విమానాశ్రయంపై కాల్పులు: రెండు స్థావరాలకు దెబ్బ

ఎంతకాలంపట్టినా చైనా సేనను తరిమివేయడం తథ్యమని లోక్‌సభలో హామీ

న్యూఢిల్లీ, నవంబరు 19:

నీఫా ప్రాంతంలో పలాంగ్ తోపాటు నీలాకనుమకూడా చైనా సేనల వశమైందని ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభలో ప్రకటించారు. లడక్‌లో చుసుల్ ప్రాంతంలో ఇంకా పోరాటం సాగుతున్నది.

[నీలాకనుమ నీఫాలోని కామెంగ్ మండలంలో వున్నది.]

నీలాకనుమ నిన్న సాయంత్రమే చైనా దురాక్రమణదారుల వశమైందని నెహ్రూ చెప్పారు.

చైనా దురాక్రమణదారు నీలాకనుమ, బోండిలా మధ్యన వున్న లోయను ఆక్రమించి వున్నారు. లడక్‌లో చుసుల్ వద్ద రెండు మార్గాలు చైనా వశాలపై దురాక్రమణదారులకు అధికమైందనిగూడా ప్రధాని చెప్పారు.

యుద్ధంలో ఇటీవల జనరల్ కేయలకలిసిన్నప్పుడు శత్రువుకు లొంగకుండా పోరాడుతూనే వుంటాయని ఆయన చెప్పారు.

పలాంగ్‌ను పై శత్రువులు నవంబరు 15 అర్ధరాత్రి దండయాత్ర ప్రారంభం చేశారని, ఈ దండయాత్ర తన్నకుంటూ కొనసాగిందని, 17 వ తారీఖున ఉదయం కూడా మన సేనలు శత్రువును నిలదొక్కుకోలేక పోయాయని వెల్లడిచేశారు.

ఈక్కడ మనవైపు నష్టాలకు సంబంధించి వివరాలు చెయ్యవలసిన్నప్పుడు మరింత విమర్శనాత్మకం. దానిని శత్రువు కాశపెంచేశాడు అన్నారు.

నవంబరు 17 మధ్యాహ్నం నుంచి అక్కడినుండి మన సేనల ఉపసంహరణ ప్రారంభమైనదని చెప్పారు.

జంగ్ ప్రాంతం కోరాటం వివరాలు

ఈశాన్య మీద శత్రువు నవంబరు 17 న పడ్డాడు. ఇట్లా జాలు పార్శ్వ గురుత్రమణదారులు దాడిచేయగా, జాలు పార్శ్వ మనవైపు స్థావరం వారి నిలిపివేశారు. ఆ తర్వాత పెద్దబలంతో శత్రువు జంగ్ పై విరుచుకుపడ్డాడు. అప్పుడుగాని మన సైన్యం దానిని విడిచిపెట్టలేదు అని ప్రధాని మంత్రి చెప్పారు.

ఆ తర్వాత జరిగిన వృత్తాంతాన్ని వివరిస్తూ శ్రీ నెహ్రూ ఇట్లా అన్నారు: ఆ తర్వాత మన సైన్యాలు నీలాకనుమ దగ్గరకు వచ్చాయి. ఆక్కడ మన ప్రధాన స్థావరం వుంది. ఈ లోగా శత్రువు ఈ స్థావరాన్ని కప్పదాటుగా, ప్రక్కదాటుగా నీలాకనుమ, బోండిల్లాలకు మధ్యగా సైన్యాన్ని తెచ్చి పెట్టాడు. నవంబరు 18 తెల్లవారుఝామున వారు మన సైన్యాన్ని ఎదుర్కొన్నారు. నీలా, బోండిల్లాలమధ్య దారిని తెగకొట్టి అరకట్టాగు అయితే మన సైన్యాలను ఎదుర్కొన్నది. వెనక్కి తిప్పికొట్టింది. కాని శత్రువు తిరిగి బలాన్నిమూర్చుకొని మనపైపు పడ్డాడు. ఇంకా ఆక్కడ పోరాటం జరుగుతోంది.

ఇది నిజంగా దురాక్రమణ

శ్రీ నెహ్రూ ఇంకా ఇట్లా అన్నారు: ఇది నిజంగా దురాక్రమణ. ఇప్పుడు ఈ సంఘటనలను గూర్చిన ఇతర వివరాలను చెప్పడానికి లేదు. మనగా మనకంజలేయ కలసికట్టుగా నిలుచుకుని శత్రువుకు లొంగకుండా పోరాడుతూనే వుండాలి. దేశాన్ని శత్రువిముక్తం చేసేంతవరకు పోరాటం సాగుతూనే వుంటుంది.

శత్రువు వెనుకొక్కపడడానికి మన సైన్యానికి తిగివున్ని అయుధాలులేవని ప్రజలలో నిర్విస్తభయాన్ని తొలగించేందుకు, మిత్రరాజ్యాలన్నింటినుండి బారీఎత్తున ఆయుధాలు దిగుమతిప్రక్రియ త్వరగా జరిగేటట్లు తీసుకుంటున్నదాకి అని శ్రీ నెహ్రూ. వి. కొమర్తి అడిగారు.

శ్రీ నెహ్రూ: విదేశాలనుండి ఆయుధాలు, తిదితర సామగ్రి తెప్పించడానికి అన్నిప్రయత్నాలు చేసినసంగతి సభవారికి తెలుసు. కొన్ని ఆయుధాలు అందాయి. వాటిని మన సైనిక అగ్రశ్రేణి కార్యకర్తలకు పంపాము.

శ్రీ హొంబాగవా (అమృత్సర్ పశ్చిమ. ఎస్.పి.): పరిస్థితి చాలా ప్రమాదకరంగా ఉందని అంటూ, చైనా సైన్యాలు అస్సాంలోకి వచ్చి ప్రధానపట్టణాలను ఆక్రమించేస్తే ఎలా? ప్రభుత్వం మంత్రిమండలి సంతోషాలను, సైన్యాలను పోయాంగా నీలుకొని చైనాపై పూర్తి యుద్ధం ప్రకటించి ఎందాకా తేలకపోతే అందాకా రాయబారాలు జరపాలని సూచిస్తారా? అని ప్రశ్నించారు.

శ్రీ నెహ్రూ:—ఈ వార్తలు చాలా విచారకరంగా వున్నవని నేనే తెలియజేస్తాను; ఇది చాలా తీవ్రమైన పరిస్థితి దారి తీస్తుందని కూడా అన్నాను. ఈ ఉపద్రవాన్ని నిగ్రహించడానికి, మనము మన సైన్యాలు పాటుతున్నాయి. ప్రయత్నించడం సహజం. అంతకన్నా మించి నేను చెప్పను. వివరాలు ఇవ్వజాలను.

వరుణి వీరుణి చేసిన వధువు

శ్రీనగర్, నవంబరు 19: నేనలో చేరి చైనీయులు వెలుక్కొనవలసిన కాశ్మీరు వరదాలయంలో పనిచేస్తున్న ఒకఅధికారి కాబోయే భార్యపట్ల ప్రేమోన్మాదుడయ్యాడు. ఆమె రాజధానికి యువతి. ఆమెను, ఒకరోజు సమయం స్థిరపరిచారు. ఆమె పెరుబిల్లిన్నారా యుద్ధరంగంలో పని చేస్తున్నారు. పెళ్ళిలోగా జగ్గర కాపలాలో ఆమె నేనలోనికివేయకుండా వరదాలయంలో పని చేసే వ్యక్తిని పెళ్ళిచేసుకుంటే దేవుడ్రహపనిగా అవుతుందని తల్లిదండ్రులకు వెల్లడిచేసింది.

దీనితో ఆతడు నేనలో చేరుటానికి నిశ్చయించుకున్నాడు. చైనీయులను లేనంతవరకు పారద్రోలేంతవరకు వెళ్ళి చేసుకోనని కూడా అతడు ప్రకటించాడు. (నాథన్.)



శీతాకాలం బాగా వచ్చేలోపుగా

వీలైనంత నీఫాప్రాంత ఆక్రమణే చైనాలక్ష్యం

బోండిలా పట్టుబడితే బ్రహ్మపుత్ర లోయకు ప్రమాదపరిస్థితి

తేజ్‌పూర్, నవంబర్ 19:- నీఫాలో కామెంగ్ ప్రాంతంలో నీలా కనుమమీద సైన్యాన్ని మోహరిస్తున్నట్లు కన్పిస్తూ, బోండిల్లామీద పడాలని చైనా ఆలోచిస్తున్నట్లు నేను వారి సైన్యగమనంపై వస్తున్న వార్తల వల్ల వ్యక్తంఅవుతున్నది.

[నీలా కనుమకూడా చైనా వశమైనట్లు ప్రధాని నెహ్రూ లోక్‌సభలో నేడు ప్రకటించారు.]

అప్పుడైతే చైనా సైన్యాలు కొన్ని నీలా కనుమకు, బోండిల్లాకు మధ్య దారిలో కన్పిస్తున్నాయి. ఈ సైన్యాలు ఎట్లా ఇక్కడికి చేరాయో ఇంకా స్పష్టంగా తెలియకపోయినా, పరిశీలకులు, ఈ సైన్యాలు భూటాన్ ఆడవులనుండా నీలా కనుమకు ప్రక్కవాటుగా తోసుకు వచ్చినట్లు భావిస్తున్నారు.

ఇట్లా ఎంతబలాన్ని చైనాదురాక్రమణదారులు ఈ కొత్త దారిలోనుండా పడి పేరున్నదో ఇంకా తెలియరావడంలేదు.

తీరికాలం బాగావచ్చేలోగా, నీఫాలో ఎంత భూభాగాన్ని వీలైతే అంత భూభాగాన్ని ఆక్రమించుకోవాలని చైనా ప్రయత్నిస్తున్నట్లు విదితం అవుతున్నది.

అంతేగాక శీతాకాలంలోగా బోండిల్లా ఎనుక ప్రాంతానికి తక్కువ నీఫా ప్రాంతంతో సంబంధం లేకుండా నెయ్యాలనికూడా వీరు ఎత్తు వేస్తున్నట్లు వ్యక్తం అవుతున్నది.

బోండిల్లా కామెంగ్ డివిజన్ రాజధాని. తవాంగ్-తేజ్‌పూర్ రోడ్డుమీద వుంది.

బోండిల్లా చైనా చేతుల్లో పడితే, బ్రహ్మపుత్రలోయ అంతకు ప్రమాదం ఏర్పడుతుంది. అంటేగాక బర్మాకు పోయే దారులపై చైనా ఆధిపత్యం నెలకొంటుంది.

హిమాలయాలలో హిమపాతం విపరీతమై సైనికరవాణా ఆసాధ్యం కాకముందే ఒక పెద్ద సైన్యం వీలైనంత భూభాగాన్ని నుంజుకోవాలని చైనీయులు పథకాన్ని పన్నుతున్నట్లు కనిపిస్తుంది.

నీఫాలోని పర్వతశిఖరాలు అప్పుడే మంచుతో కప్పబడిపోయాయి. ఎముకలు కొరికివేసేటట్లు వీచే చల్లని గాలులు యాంత్రికంగా ముందు తీసుకుపోవటం మొదలైనట్లు కనిపిస్తుంది.

24 గంటల వ్యవధిలో 4000 టన్నుల ఇనుము

దుర్గాపూర్ ఫ్యాక్టరీలో ఉత్పత్తి

దుర్గాపూర్, నవంబరు 18: నవంబరు 17 వుదయం నాటికి 24 గంటల వ్యవధిలో దుర్గాపూర్ ఉక్కు ఫ్యాక్టరీ బ్లాస్టు ఫర్నేస్ కర్మాగారం 4000 టన్నులకు పైగా ఇనుము ఉత్పత్తి చేసింది.

ఇంతవరకు జరిగిన ఉత్పత్తిలో కలా ఇదిఅత్యధికం. అక్టోబరు 30 న రేడియో ఫ్యాక్టరీ స్థాపించిన రికార్డు 3961 టన్నుల ఇనుము.

ఉదారమైన పరతులపై ఫ్రాన్సునుంచి ఆయుధాలు

అప్పుడే పాలికాప్టర్ల రవాణా ప్రారంభం:

విమాన సామగ్రి సరఫరాలో రష్యా జాప్యం

న్యూఢిల్లీ, నవంబరు 19. చైనాతో పాటుతున్న యుద్ధంలో భారతికు తోడ్పడే నిమిత్తం ఫ్రాన్సు తన హెలికాప్టర్లను బట్వాడా చేయటం ప్రారంభించింది. ఈ సమయంలో లేదం ఇచ్చిన హెలికాప్టర్లు కాక వీటిని అదనంగా తెప్పిస్తున్నారు. హిమాలయ పర్వతాలలో అంతి ఎత్తుగా తిరగగల హెలికాప్టర్లు ఇవే. గతంలో హెలికాప్టర్లు కూడా ఈ ప్రాంతంలో తిరుగుతున్నాయి. కాని వాటికంటే ఇవి చాలా నయం. విమానాలను, ఇతర సామగ్రిని ఉదారమైన పరతులపై ఫ్రాన్సు సప్లయి చేయగలదనడంలో సందేహం లేదు.

భవిష్యత్తులో ఆయుధాలు, సామగ్రి సరఫరాలకు సంబంధించి ఆర్థిక సమస్యలు గురించి రెండు దేశాల మధ్య చర్చలు ప్రారంభమైనవి.

ఇది ఇలా వుండగా, యుద్ధ ప్రారంభానికి ముందు భారతి రక్షణశాఖ ఇచ్చివున్న లేదాన్ని సవరించి ఆయుధాలు, మందుగుండు, సామగ్రి, ఎక్కువ మొత్తం శీఘ్రమే పంపగలదానికి ఫ్రాంచి అధికారులు అంగీకరించారు. కొన్నిటిని ఇప్పటికే పంపిస్తున్నారు. ఇవి ఇంకా పంపిస్తున్నారు.

నిజానికి సమస్యలు కొన్ని ఉత్పన్నమైనవి. హెలికాప్టర్లు, ఎ. యస్. 11 రవాణా విమానాలకు, అవసరమయిన విడిభాగాలను సంపాదించేందుకు కూడా లోపల భారతిదాన్ని ప్రతినిధులు విశ్వప్రయత్నం చేస్తున్నారు. హెలికాప్టర్లు మరిన్ని పంపాలనేదానికి పారిస్ ఫ్యాక్టరీలు ఆలస్యం కూడా చేయ ఇష్టపడ్డాయి. విడిభాగాలు సకాలంలో అందకపోతే, ఈ హెలికాప్టర్లు నడపడం చాలా కష్టం.

అమెరికా లో మన సంకటి వాటిలో, సి-130 రవాణా విమానాలు, హెలికాప్టర్లు, సైనిక సామగ్రి వుంటాయి.

ఇప్పుడు ఇక్కడ వాషింగ్టన్‌లోనూ యూరోపుదేశాన్ని ఏర్పాటుచేయటం తప్పనిసరి పెద్ద పెట్టవ డాలర్లలో కాలం వ్యవధి లేకుండా వేగవంతమైన చర్యలు తీసుకుంటుంది. బాయిదా హెలికాప్టర్లు, మూడు యిలలో కొంతకాలం, నాడీ సామగ్రి వాపసు, మొదలుకుంటే గురించి భారతి, అమెరికన్ అధికారులు చర్చిస్తున్నారు.

ఈ ఆయుధాలు తక్కువ చైనాతో పోరుకోసం పాకిస్తాన్ చైనా ప్రయోగించేందుకు కొనదని బ్రిటన్, అమెరికాలకు భారతప్రభుత్వం స్పష్టం చేస్తూనే వచ్చింది.

ప్రభుత్వం హామీ ఇచ్చిన జాబితా పరిశీలించేందుకు అమెరికన్ అధికారుల బృందం ఇక్కడికి రానున్నది. వీరు అమెరికన్ సామగ్రిపై తీర్పులు వాగిం పరు సైనికి సలహాలను ఇవ్వడంకూడా జరగాలి. అయితే భారతి అధికారులు కొందరికి ఈ ప్రతిపాదనకు ఆయుధాలు వాడకంలో విదేశాలతో కలుగుతాయి.

— పి.ఇన్.

బర్డ్వాన్ లాఠీఛార్జీపై కమ్యూనిస్టుల దాడి

10 మందికి గాయాలు: 50 మంది అరెస్టు

బర్డ్వాన్, నవం 18 బర్డ్వాన్ పౌరులు, విద్యార్థులు, కార్మికులు చైనా దురాక్రమణకు వ్యతిరేకంగా కేడీసీన పూర్తిగింపుపై పట్టణకమ్యూనిస్టు పార్టీ కార్యాలయంవంచి ర్యాలీ నిర్వహించారు. ఫలితంగా నేడు 10 మంది గాయపడ్డారు. వీరిలో నలుగురు అస్పత్రిలో చేర్చి వచ్చింది. పోలీసులు కమ్యూనిస్టు కార్యకర్తలను శ్రీ అశ్వినీకుమార్ గాయ్, తుకిలోందను పారీ సభ్యులుసహా 50 మందిని అరెస్టు చేశారు.

మొదట పూర్తిగింపు బుర్రాబుబార్ లాలి పార్టీ కార్యాలయంముందుగా పాతుకుండగా రెచ్చిపడ్డాయి. ఉద్రిక్తులయిన ప్రదర్శకులు కార్యాలయంలో చొరబడి రికార్డులు, ఫర్నిచరు, స్వాధీనం చేశారు. తరువాత జిల్లా కార్యాలయం ముందుగా విరుచుకుపడగా దారి పైకెప్పుడుంచి రాళ్ళు, టపాసులు, పర్రలూడాయి. పోలీసు తమ్మి పరిస్థితి అదుపుతప్పింది. తిచ్చారు, జిల్లా మేజిస్ట్రేటుకు కొడ్డిలో ప్రమాదం తప్పిందట.

కంటెడ్ పూర్తులోని బడీ మైదాన ప్రాంతంలో కమ్యూనిస్టు పాయకత్వాన నలుమూలల్ యూనియన్ బహిరంగ సభలో గత రాత్రి అలరి జరుగగా అక్కడ 144 వ సెక్షన్ జారీచేశారు.

హైదరాబాద్, నవంబరు 18: తిరుమల తిరుపతిలోని ఇ. యం. ఇ. పాఠశాల బహిరంగ నాటకాలను 1955 సంవత్సరపు సినిమాలు కట్టుబాట్లచట్టంను, నిబంధనలనుండి మినహాయించారు.

రు. 11-26 న.పై. లకు చాక్‌పీస్ వేలం!

బందరు, నవంబరు 16: స్థానిక పురపాలకసంఘం వాలిబోయిత పేట లోలో చాక్‌పీసు వేలంపాటగా రు. 11-26, జమాకాయ 0-47, సుంకపుపన్ను రు. 1, వర్కుపాటిపన్నుం రు. 0-25 న.పై.లకు విద్యార్థులు వేలంపాడి జాతీయ రక్షణనిధికి యిచ్చారు.

అనలు ఈ పాఠశాలనుండి రక్షణ నిధికి రు. 216 లు యిచ్చినట్లు కుంటే అంత మొత్తం వసూలుకానందున పై విధంగా వేలంపాటలు నిర్వహించవలసి వచ్చింది. ఒకవిద్యార్థిని తన బంగారు ఉంగర్నాన్ని రక్షణనిధికి సమర్పించింది కూడా.

పిమానదాడులు ప్రారంభిస్తే తృతీయ ప్రపంచ యుద్ధం

అందుకే దీర్ఘకాలం నేలపై పోరాటం:

బి. కె. నెహ్రూ వివరణ: పాకిస్తాన్‌కు హెచ్చరిక

వాషింగ్టన్, నవంబరు 18:

భారత్-చైనాల మధ్య ప్రస్తుతం సాగుతున్న సంఘర్షణలో విమానదాడులను ప్రారంభిస్తే బహుశ తృతీయ ప్రపంచ మహాసంగ్రామానికి దారితీయవచ్చని భారత రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ నేడు టెలివిజన్ గోష్ఠిలో హెచ్చరించారు.

యుద్ధం కొంతకాలంవాటు పొడవచ్చునని, చైనా కమ్యూనిస్టులను తిప్పికొట్టాలంటే మరింతగా జాతీయ కృషి అవసరమవుతుందని సూచించారు. కాశ్మీరులో ప్రస్తుత పరిస్థితిని తారుమారు చేయుశక్తని పాకిస్తాన్ కు విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుతం భారతికోసం సహాయపడుతూనే వున్నదని అమెరికా విమానాలను ఉపయోగించి అప్పుడు మిగ్ విమానాలను సప్లయి చేయుటకే అవకాశమున్నదని చెప్పారు. బట్వాడా డిసెంబరులో జరుగుతుందన్నారు.

పాకిస్తాన్ పరిహారంలో వుంచిన సైన్యాలను చైనాతో యుద్ధానికి మరల్చడం మంచిదని తమ అభిప్రాయంగా తెలియజేశారు. పాక్ అధ్యక్షుడికి గర్వాల సమిత్రం భారతికోసం పంపిన సహాయం ఇంకా అందనే వున్నదని, అయితే తమకు అందకేనించడం లేదని చెప్పారు.

చైనా కొడికి కారణాలు కారణాలు తెలియజేశారు. (1) దలైలామాకు ఆశ్రయ మివ్వడం, (2) హిమాలయాలకు దక్షిణాన ప్రతిపాదన పరిహారాన్ను సాధించాలని చైనా కోరుకోవడం, (3) అవి యాలో తమకిక్కి తిరుగులేదని నిరూపించదలచడం, (4) భారతి జీవన వ్యవస్థను ధ్వంసంచేయడం.

ప్రస్తుతం భారతిపై ధ్వంసం పంథ్యభాగానే వున్నదని, పారిశ్రమిక పరికరాలు సమృద్ధిగా లేవని, చెప్పారు. సైనిక సహాయ అవసరాలు విదేశాలు (బ్రిటన్, అమెరికా, కెనడాలు భారతదేశం సంపర్కోగోందని వెల్లడించారు. ఫ్రాన్సు, పశ్చిమ జర్మనీలనుంచి కొంత తమ సహాయం అందుతోందని వివరించారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా శ్రీ కన్నంవార్ ఎన్నిక

బొంబాయి, నవంబరు 19:

మహారాష్ట్ర పాతభవనాలు, కమ్యూనికేషన్ల మంత్రి 62 వర్ల శ్రీ ఎం. ఎస్. కన్నంవార్ నేడు మహారాష్ట్ర శాసనసభ కాంగ్రెసు నాయకుడుగా ఏకగ్రీవంగా ఎన్నిక అయినారు. గత 6 వర్షాలుగా ముఖ్యమంత్రిగా వుంటూ వచ్చిన శ్రీ వై. బి. చవాన్ భారత రక్షణమంత్రిగా నియమింపబడటంతో ముఖ్యమంత్రి పదవికి రాజీనామా యిచ్చారు. ఆ స్థానానికి శ్రీ కన్నంవార్ ఇప్పుడు నియమితులైనారు.

చైనా-భారత్ సంఘర్షణవల్ల ఏర్పడిన పరిస్థితి

పార్లమెంటుకు 'స్పష్టంగా, సమగ్రంగా' నివేదించడానికి అయూబ్ నిర్ణయం

కరాచీ, నవంబరు 19:

చైనా భారత సరిహద్దు సంఘర్షణవల్ల ఏర్పడిన పరిస్థితిని సమీక్షించి, బుధవారంనాడు ప్రారంభంకానున్న వార్ పార్లమెంటు ప్రత్యేక సమావేశంలో తాము 'స్పష్టంగా, సమగ్రంగా' వివరించబోతున్నట్లు అధ్యక్షుడు అయూబ్ ఖాన్ నిన్న సాయంత్రం ఇక్కడ తెలిపారు.

చైనా భారత సరిహద్దు సంఘర్షణల ఏర్పడిన పరిస్థితి ప్రభావం పాకిస్తాన్ భద్రతపై కూడా 'ప్రత్యక్షంగా' వుందనిలనీ, ఇప్పుడు భారతికోసం పాశ్చాత్యశక్తులు మాడాలిడిగా పంపుతున్న ఆయుధాలు పాకిస్తాన్‌పై ప్రయోగింపబడుతాయని తాము భయపడుతున్నామని అయూబ్ అన్నారు.

పార్లమెంటు సమావేశాలు పరిస్థితి పర్యాలోచించి, ఏ విధంగా ఎదుర్కొనవలసిందీ నిర్ణయిస్తుందని కూడా అయూబ్ అన్నారు.

అధ్యక్షుడు నిన్నరాత్రి ఇక్కడ విదేశాంగశాఖ ప్రతినిధుల ఉన్నతస్థాయి సమావేశానికి అధ్యక్షత వహించారు. చైనా-భారత్ సరిహద్దుల తాజా పరిణామాలనుగురించి చర్చ జరిగినట్లు తెలిసింది. విదేశాంగ మంత్రి మహమ్మదాలీ, ఢిల్లీలో పాక్ హైకమీషనర్ అలాగే మీలుకీకూడా పాల్గొన్నారు.

శ్రీ మహమ్మదాలీ నిన్న దాదాపు 2 గంటలసేపు విదేశాంగశాఖాధికారులతో సమావేశం జరిపారు.

ఈ విషయమై ఆయా అధికారులతో సుదీర్ఘ చర్చలు జరిగాయి. తాము రాబోయే కాలపు తిరిగి ఇంకా చర్చలు జరుగుతాయనీ, అటుతర్వాతనే భారతి బ్రిటన్ ప్రధానులు ఇతరులతో సమావేశం వారిని జాబులకు జవాబులు పంపుతాయనీ శ్రీ మహమ్మదాలీ అన్నారు.

నిన్న ఆయన భారతి హైకమీషనరు జి. పార్థసారథిసహా రక్షణ శాఖ ప్రతినిధులను కలుసుకొని మాట్లాడారు.

పార్లమెంటులో శ్రీ అయూబ్ ఉపన్యసించేటప్పుడు పశ్చిమ లనుమాత్రమే లోనికి రానిస్తారని పాక్ రేడియో ప్రకటించింది.

అలా మీలుకీకూడా పాల్గొన్నారు.

శ్రీ మహమ్మదాలీ నిన్న దాదాపు 2 గంటలసేపు విదేశాంగశాఖాధికారులతో సమావేశం జరిపారు.

ఈ విషయమై ఆయా అధికారులతో సుదీర్ఘ చర్చలు జరిగాయి. తాము రాబోయే కాలపు తిరిగి ఇంకా చర్చలు జరుగుతాయనీ, అటుతర్వాతనే భారతి బ్రిటన్ ప్రధానులు ఇతరులతో సమావేశం వారిని జాబులకు జవాబులు పంపుతాయనీ శ్రీ మహమ్మదాలీ అన్నారు.

నిన్న ఆయన భారతి హైకమీషనరు జి. పార్థసారథిసహా రక్షణ శాఖ ప్రతినిధులను కలుసుకొని మాట్లాడారు.

పార్లమెంటులో శ్రీ అయూబ్ ఉపన్యసించేటప్పుడు పశ్చిమ లను మాత్రమే లోనికి రానిస్తారని పాక్ రేడియో ప్రకటించింది.

గంటల పంచాంగం

శ్రీ శుభకృత్తు సం॥ కార్తీక బ॥ నవమి మంగళవారం

1962 సం॥ నవంబరు 20 మంగళవారం మం॥ నవమి రా. 10-56; పూర్వఫల్గుణి పూర్తి; వర్జ్యం ప. 1-18 ల 3-5 మ. బ॥ దశమి నవంబరు 21 బుధవారం మం॥ దశమి రా. 1-30; పూర్వఫల్గుణి ఉ. 7-12; వర్జ్యం ప. 3-18 ల 5-6 మ.

ఆంధ్రపత్రిక

బహుజేయి యొనరించిన
వరవర దుష్ప్రియము తన మనంబున తగు దా
వారుంకు నవి సేయువికి
పనాటుణము పరమధర్మపథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ శుభకృత్తు సం॥ కార్తీక బ॥ నవమి
మంగళవారం

ద్వితీయ శ్రేణి

"ప్రతితరంవారు ఎప్పటికప్పుడు కొత్తగా స్వాతంత్ర్యం కోసం పోరాటం సాగించవలసిందే; లేకపోతే మనలో సాధుస్వభావం, అలసత్వం పెరిగి ప్రధానమైన జీవితధర్మాలను, స్వాతంత్ర్యం విలువలను మరచిపోతాం" అని ప్రధానమంత్రి విద్యార్థిసైనికులకు పంపిన సందేశంలో హెచ్చరించారు. ఇది సర్వప్రజలుమననంచేసుకునిఆచరణలో పెట్టవలసిన హెచ్చరిక. మన పూర్వతరంవారు అశేష త్యాగాలుచేసి, అష్టకష్టాలుపడి బ్రిటిష్ సామ్రాజ్యంనుండి మాతృదేశాన్ని విముక్తిచేసి స్వాతంత్ర్యం సాధించిపెట్టారు. నేడు స్వాతంత్ర్యానికి మళ్ళీ చైనాసామ్రాజ్య దురాక్రమణ తత్వంవల్ల ముప్పేర్పడింది; ఈ [illegible] ఎదుర్కొనడానికి సిద్ధమైతేనే స్వాతంత్ర్యం నిలుస్తుంది; లేదా స్వాతంత్ర్యానికేగాదు, జీవించడానికికూడ అనర్హులమని తేలుతుంది.

చైనా శాంతిస్తున్నది ఏవో కొన్ని సరిహద్దు ప్రాంతాలు కాదు; భారత స్వాతంత్ర్యాన్ని హరించడమే; కనుకనే ఇది ప్రజాయుద్ధం. స్వాతంత్ర్య శాంతిను, దేశభక్తిని నిరూపించుకోగల అవకాశం ఇప్పుడు ప్రతిపౌరునికి లభించింది; యుద్ధ నిర్వహణకుడబ్బు, తదితరసంబారాలు సమకూర్చడమే గాక, ప్రత్యక్షంగా యుద్ధంలోపాల్గొని శత్రువును దునుమాడటానికి ప్రతివ్యక్తి ఆయత్తంకావాలి. ఇందుకు కావలసిన సైనిక శిక్షణ పొందటం ముందు అవసరం.

మన ప్రభుత్వం ప్రాంతీయ సైన్యాన్ని, విద్యార్థి సైన్యాన్ని, సహాయ వైమానిక దళాన్ని నిర్మించడంలో ఉద్దేశ్యం ప్రతి పౌరునికీ కనీసమైన సైనికశిక్షణ సమకూర్చాలని; అవాంతరపరిస్థితి ఏర్పడినప్పుడు ద్వితీయరక్షణ శ్రేణిగా ఈ సైన్యాలను ఉపయోగించుకోవాలని; 1948 లో సర్దార్ బలదేవ్‌సింగ్ రక్షణ మంత్రిగా ఉన్నప్పుడు ఈ ద్వితీయ రక్షణశ్రేణి సైన్యాల నిర్మాణానికి అంకురార్పణ జరిగినా, ఈ 14 ఏళ్ళలో నూ చెప్పుకోదగ్గ అభివృద్ధి కన్పించలేదు. దృఢకాయులు, యువకులు వీటిల్లో విధిగా చేరి తర్ఫీదు పొందాలన్న నిర్బంధం లేకపోవడం; పైగా అటువంటి అవసరం కలుగకపోవడం ఇందుకు కారణం; ఇప్పుడు దేశక్షేమానికే ప్రమాదం ఘటిల్లుతున్నది గనుక, ప్రాంతీయసేనలో చేరవలసిన అగత్యాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించక తప్పదు.

ప్రాంతీయసేన అంటే ప్రజా [illegible] రంగాలలో [illegible] కావలసిన ప్రజ్ఞాంజలమైన సైన్యాన్ని శాశ్వతంగా పోషిస్తూఉండదు; డబ్బు తదితర అవసరాల దృష్ట్యా అది సాధ్యంకాదు కూడా. ద్వితీయ ప్రపంచ యుద్ధంలో బ్రిటన్ ముఖ్యమైన దేశాలలో ప్రజాసైన్యాలు అమోఘంగా కృషి చేసిన సంగతి తెలిసిన దే. చైనా 20 లక్షల శాశ్వతసైన్యాన్ని పోషిస్తున్నా అది చాలదని 8 కోట్ల ప్రజాసేనను కూడా సిద్ధపరచి ఉంచుకున్నదిట. మన దేశంవంటివిశాలమైన దేశాన్ని సర్వవిధాలా రక్షించుకోవాలంటే ఇంత పెద్ద ఎత్తున ప్రజాసేన నిర్మాణం తప్పనిసరి.

ప్రభుత్వం విద్యాలయాలలో దాధ్వంగల విద్యార్థులందరికీ విధిగా ఎన్. సి. సి లో చేర్చి సైనిక శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం అమలులోకివస్తే విద్యార్థి సేన 4 లక్షలనుంచి 7 లక్షలవరకూ పెరుగుతుంది. అయినా ఇది చాలదు; దృఢకాయులందరికీ నిర్బంధ సైనికశిక్షణ ఏర్పాటు చేయాలి; ముందు ఎప్పుడో అవసరం కలిగితే అమలుజరపాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఒకవైపున చైనాతో యుద్ధం దీర్ఘకాలం సాగుతుందని అంచనావేస్తున్నా మరోవైపు సరిహద్దుల్లో పోరాటం తీవ్రతరమౌతున్నా ఇంకా నిర్బంధసైనిక శిక్షణకు అవసరమేర్పడలేదనుకోడంలో అర్థంకన్పించడంలేదు. ఒకవేళ ముందెప్పుడో అవసరం కావచ్చుననుకున్నా ఇప్పటి నుంచే అందుకు సన్నాహపడటంలో తప్పేమిటి? ఈ పథకం అమలుఅయ్యేదాకా ఆగకపోతులలో 40 ఏళ్ళలోపు వారందరూ తమ వృత్తులను, వ్యాపారాలను [illegible] ప్రాంతీయసేనలో చేరి తర్ఫీదు పొందటం కర్తవ్యంగా ఎంచాలి; దేశంలో రక్షణకార్యకలాపాల నిర్వహించి సైన్యం భారం తగ్గించడమేగాక అవసరానికి యుద్ధంలో పాల్గొనగలఅవకాశం కూడా లభిస్తుంది.

భారత సరిహద్దుల పటము

శ్రీ నగేశ్ చే తయారు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 19: ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు శ్రీ ఎస్. యం. శ్రీ నగేశ్ రాజభవన్‌లో చైనా వారి దురాక్రమణ జరుగుతున్న ప్రాంతాలతోపాటు భారత సరిహద్దులను చూపించే పటములు తయారు చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి సికింద్రాబాద్‌లో ఒక సభలో ఈ విషయాన్ని వెల్లడించారు.

భారత సైన్యములో ముక్కాలకు తీరిన, అనుభవముగల ఉద్యోగి శ్రీ శ్రీనగేశ్ ఎంతో శ్రమతో ఈ పటమును తయారు చేసినట్లు ముఖ్యమంత్రి చెప్పారు. ఆ పటమునుచూచి పరిస్థితి తీవ్రతను సులభముగా గ్రహించవచ్చును. ఆ పటమును ప్రజలు చూచుటకు అవకాశము కల్పించాలని ప్రభుత్వము అభిప్రాయపడుతున్నది.

చైనాకు నేపాల్ సంచార రాయబారి ప్రయాణం

కాట్మండు, నవంబరు 18: నేపాల్ సంచార రాయబారి, శ్రీ ఋషికేష్ షాహా నేడిచటినుండి పెకింగ్‌కు బయల్దేరారు. మార్షల్ చెన్ యీ ఆహ్వానాన్ని పురస్కరించుకుని వారు చైనాలో అధికార పర్యటన కావించటానికి వెళ్ళారే తప్ప ప్రత్యేక కారణమేమీ లేదని తెలుస్తున్నది.

వారు పతీ సమేతంగా ఈ పర్యటన కావిస్తున్నారు.

కలకత్తా చేరుకోగానే వారు తమ పాలకు రాజ్యాలు భారత్, చైనా దేశాలు బలప్రయోగాన్ని మాని శాంతియుతంగా, వివాద పరిష్కారం కావించుకోవాలని ఆశిస్తున్నామని పి. టి. ఐ. విలేఖరికి వెల్లడిచేశారు. భారత్-చైనా సరిహద్దు వివాదంతరించి తాము ఎట్టి ప్రతిపాదన చేయబోవటంలేదని వారు తెల్పారు.

మహోద్ధృత ప్రతిఘటనానంతరం

వలాంగ్ నుంచి మన సేన ఖాళీ

అంతకన్నా బలీయమైన స్థావరాలకు చేరిక

జంగ్‌పై సుంకుల సమరం: లడక్‌లో చుసుల్ వద్ద పోరు

న్యూఢిల్లీ, నవంబరు 18: నేఫాలోని లోహిత్ డివిజన్‌లో వలాంగ్ నుండి భారత సైన్యాలు ఉపసంహరణాలు కావడంతో చైనా ఆ ప్రాంతంలో మెక్‌మాహన్ రేఖదాటి 25 మైళ్లు ముందుకు చొచ్చుకువచ్చినట్లవుతున్నది.

ఇక్కడి విమాన స్థావరాన్ని చైనా దెబ్బ తీయడంలో మనసైన్యాలకు సరఫరాలు అందజేయడంగూడా కష్టం అయిపోతున్నది.

ఇర్కడి దండయాత్రలో సమంగానే చైనా ముక్కరులు తెమాంగ్ డివిజన్‌లో జంగ్‌మీద గూడా ఒత్తిడి తెచ్చారు. ఇర్కడగూడా మనబలాలు వెనక్కు తగ్గడంతో చైనాసేనలు సాహసిస్తూ సీలా కనుమమీదకు వచ్చి పడినట్లే అవుతున్నది.

లడక్‌లో చుసుల్ విమానాశ్రయస్థావరాలపైగూడా చైనా దురాక్రమణదారులు కాల్పులు ప్రారంభంచేశారు.

దీనినిబట్టి రెండురంగాలలోను చైనా సేనల దండయాత్రలో ద్వితీయఘట్టం ప్రారంభమైనట్లే నని పరిశీలకులు భావిస్తున్నారు.

శత్రువు స్థానాలకు కూడా లెక్కచేయకుండా ముందుకు వస్తున్నాడు.

24 గంటలకు పైగా తీవ్ర పోరాటం సాగినమీదట, శత్రుసైన్యానికి విపరీతనష్టం కలుగజేసినమీదట 16-17 అర్ధరాత్రి భారత సైనికులు వలాంగ్ నుంచి ఉపసంహరించుకొన్నారు. వలాంగుకు దక్షిణంగా పది పన్నెండు మైళ్లలో తీవ్రపోరాటం సాగుతున్నది.

చైనా ముక్కరులు పెక్కుమంది త్రోటిదాటి భారత భూభాగంలోనికి దాదాపు 20 మైళ్లవరకు చొచ్చుకొని వచ్చారు.

భారత ప్రాంతంపై ముట్టడి [illegible] తున్న చైనీస్ ముక్కరులు, ప్రధాన శ్రేణి సైనికులు, 20 వేలు మించి వుంటారని అంచనా వేశారు.

చైనా ముక్కరులు శతిఘ్నులు, భారీ ఫిరంగులు, ట్యాంకు విధ్వంసక శతిఘ్నులు మున్నగు వాటితో దాడి చేస్తున్నారు.

భారత వీరసైనికుల ధాటికి తిండోపతం దాలు గా బలిఅవుతున్నా చైనీయులు లెక్కచేయక మహాసముద్రపు మహా కెరటంలో వెంబడి వెంబడి ముందుకు రాసాగారు. శత్రు మూకలను అలా వధించి వధించి, అత్యధిక సంఖ్యాబలం కల చైనా కిరాతకులను వీరోచితంగా దీర్ఘకాలం ఎదిరించి చివరకు వాలాంగ్ దక్షిణం చైపుగా వెళ్ళిపోక తప్పలేదు. రాత్రి బాగా ప్రొద్దుపోయాక అందిన వార్తలు బట్టి వాలాంగ్‌కు దక్షిణంగా కొద్ది మైళ్ళ దూరంలో పోరాటం సాగుతూ నే వున్నది.

వాలాంగ్‌కు భారత్ అదనపు సేనలు పంపకుండా అచ్చట చిన్న విమానాశ్రయంపై చైనీయులు ముందు శతిఘ్నులు ప్రేల్చారు. తదుపరి ఆ ప్రదేశాన్ని శత్రువులు వశం చేసుకొన్నారు. భారత్‌కు విమాన నష్టమేమీ జరుగలేదు.

జంగ్‌పై ముట్టడి

ఒకచెంప వాలాంగ్‌పై చైనావాడు దాడి జరుపుతూనే పోరోక చెంప కెమెంగ్ సరిహద్దు డివిజన్‌లోని జంగ్ ప్రాంతంపై భారీ ఎత్తున ముట్టడి సాగించారు.

దానికి రక్షణగా ముందువున్న భారత సైనికులు శత్రువులకు అపారనష్టం కలిగించి సెలాలోని ప్రధాన స్థావరానికి తిరిగివెళ్ళారు. శత్రువుల పురోగతిని దీర్ఘకాలం నిలుపకలిగారు. ఎంతమంది బలికావడుతున్నా చైనీయులు ఖాతరు చెయ్యక సెలా కనుమవద్ద కల భారత పురోగామి కేంద్రాలకు వచ్చారు. అవి జంగ్ గ్రామానికి దాదాపు 10 మైళ్ళ దూరంలో వున్నవి. రాత్రి బాగా ప్రొద్దు పోయేవరకు ఇటాకనుమలో పోరాటం సాగుతూనే వున్నది.

శత్రువుల మూకలు తేజ్‌పూర్ నుండికూడా దాటినట్లు కన్పిస్తున్నది.

గత మూడు వారాలలో టిబెట్‌కు చైనా అదనపు సరఫరాలను పంపింది. అచ్చట 15-16 డివిజన్‌ల చైనీస్ సైన్యం వున్నట్లు తెలుస్తున్నది. రోడ్డు నిర్మాణం తిరిగిరాక కార్యక్రమాలలో పాలొంటున్న వారినికూడా కలిపితే 3,20,000 మంది మొదలు మూడున్నర లక్షలవరకు పోరాటానికి అచ్చట వున్నారు.

మూడు వారాల విరామం పిమ్మట చైనా సామ్రాజ్యవాదులు భారత్‌పై దండయాత్రలో ద్వితీయఘట్టం ప్రారంభించారు.

ఘుషుల్ ముట్టడి

చైనా దురాక్రమణపరులు నేటి ఉదయం ఘుషుల ప్రాంతంలోని భారతి కేంద్రాలపై ఫిరంగులతో దాడి ప్రారంభించారు. నిన్న టివరకు చైనా సామ్రాజ్యవాదులు తమకేడియో ప్రసారాలలో ఘుషుల్ భారతి భూభాగంలోనిదంటూ వచ్చారు

భారతి శతిఘ్నిదళం చైనా దురాక్రమణపరులను ఎదిరించింది. భారతి పురోగామి కేంద్రాలు రెండింటిపైకి చైనీయులు కాల్పులు సాగించగా భారతి సైనికులు ప్రతిఘటించారు. అచ్చట పంటల సమరం సాగుతున్నది. ఈ రెండింటిలో ఒకటి ఘుషుల్‌కు తూర్పుగా ఐదారుమైళ్ళ దూరంలోను, ఇంకొకటి అగ్నేయంగా 15, 16 మైళ్ల దూరంలోను వున్నది.

వలాంగ్ శత్రువశం కావడంభారత్‌కు పెద్ద దెబ్బ అని రక్షణశాఖ ప్రతినిధి విలేఖరుల గోష్ఠిలో పేర్కొన్నారు. అచ్చటనుంచి నల్లిపోయిన భారత సైనికులు బ్రహ్మపుత్రనదీలోయలోని మైదానాలలోకి తిరుగువస్తున్న చైనామూకలను ఎదిరించేందుకు స్థానాలలో పర్యవసన్నద్ధమైనారు.

వలాంగ్‌లో పోరాటం సాగుతున్న ప్రాంతం కొండలమయమై వున్నది. 12000 అడుగులకంటె 8000 అడుగుల ఎత్తులో వున్నవి. వలాంగ్ పరిసరాలు కంచరగాడిదలు మాత్రమే మార్గం మటుకు వుంది. భారతియోధులకు విశాలాలలో అయినా సప్లయిలు అందకపోయాయి. లేకపోతే ఎగిరే విమానాలు కొనివెళ్ళాలి. అదీ కాకపోతే కంచరగాడిదలపై తీసుకొనివెళ్ళాలి.

వలాంగ్ సమరంలో భారతి సైనికులు ప్రదర్శించిన అత్యద్భుత ధైర్యసాహసాలు చిత్తస్థయిర్యం బడగా అంతిమవిజయం భారత్ శివన్నదనియం విదితం కాగలదు.

నేఫా, లడక్ రణరంగాలలో 264 మంది భారత్ సైనికులు వీరస్వర్గ మలంకరించినట్లు అధికారికత్యా అందనా వెలారు.

నవంబరు 16 వ తేదీ వరకు మరణించినవారేమి, జాడ తెలియనివారేమి 1628 మందివరకు వుంటారని అంచనా వేశారు.

ఈ 1928 లో చైనా ముక్కరులకు పట్టుబడినవారు మరణించిన 264 మంది కలరని రక్షణశాఖ ప్రతినిధి అన్నారు. జాడ తెలియని సైనికులు లేదా తమ స్థావరాలకు విరోధులుగా తిరిగి వచ్చినందున శత్రువు హతులసంఖ్య లోగడ అంచనా వేసిన దానికంటె తగ్గినది.

అస్పత్రిలో క్షతగాత్రులు 155 మంది చికిత్స పొందుతున్నట్లు వెల్లడించారు.

"నేఫా" (ఈశాన్య సరిహద్దు ప్రాంతం) లడక్‌లలో భారతసైన్యం తీవ్ర ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనవలసి వస్తున్నది. వారికి సప్లయిలు రావాలన్నా అదనపుబలాలు రావాలన్నా విమానాలే శరణ్యం. చైనీయులు భూమార్గంగుండా సులభంగా ముందుకు తోసుకువస్తున్నారు.

టిబెట్‌లో మెక్‌మాహన్ రేఖకి దక్షిణంగా రెండు డివిజనులకు మించిన సైన్యాన్ని చైనా కదిలించింది. భారత్ వైపున అదనపుబలాలను పంపడం చాలా కష్టమైనపని కాగా చైనా ముక్కరులు ఏకకాలంలో అనేక కేంద్రాలపై ఒత్తిడి తెస్తున్నారు. ఉన్న దళాలను అనేక చోట్లకు భారత్ తరలించాలి అంటే బ్రహ్మప్రళయమై పోతున్నది.

చైనీయులు సైనిక లక్ష్యంకాని, సైనిక వ్యూహంకాని పూర్తిగా బోధపడకుండా వున్నది

వాలాంగ్ పోరాటం పెద్ద దెబ్బే అయినా దానికి రాజకీయ ప్రాధాన్యం మించి మరొకటి లేదని, ఒక పురోగామి కేంద్రదాడం తప్పితే దానికి ప్రాధాన్యం లేదని అధికారవర్గాలు అంటున్నవి. ఆ ప్రాంతంలో భారతి దళాలు కొత్త రక్షణ పాచరాలు చేరుకొన్నదని, దీర్ఘకాలంపాటు శత్రు దండ్లను కుక్కుతునియలుచేస్తూ వుండగలరని రక్షణ శాఖ ప్రతినిధి అన్నారు.

చైనీయులకు ఎత్తులకు విధ్వంసక శతిఘ్నులు వుండడంబట్టి మా దాదాపుకి వసున్నకొద్దీ భారతి ట్యాంకులను ఎదిరించేందుకు వారు సంసిద్ధమై వున్నట్లు తోస్తున్నది.

వలాంగ్ సమీపదుర్గట్టానికి 8000 అడుగుల ఎత్తులో వున్నది.

ఈ ప్రాంతంలోని తిదుపరి ముఖ్య స్థలం తేజ్. బ్రహ్మపుత్రతీరంలో అది వున్నది. భూమార్గాన అయితే అది వలాంగ్‌కు దాదాపు 136 మైళ్ళ దూరంలో వుంది. గాలిమార్గాన అయితే 40 మైళ్లే!

తేజ్‌పూర్‌లో కలవడానికి, మెక్‌మాహన్ రేఖకి దక్షిణంగా చైనా విద్రోహులు రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలుస్తున్నది.

అమెరికా పరతులే బిఐప్ ఆయుధాలకుకూడా వర్తింపు

భారత్‌కు సహాయంపై బ్రిటిష్ రక్షణమంత్రి శాండీస్ ప్రకటన

లండన్, నవంబర్ 19: ఆయుధాల సరఫరా విషయంలో అమెరికా ఎట్టి షరతులు విధించిందో అట్టివే తమ ఆయుధాలకు కూడా వర్తిస్తాయని కామన్వెల్త్ మంత్రి శ్రీ డంకన్ శాండీస్ నే డార ప్రకటనలో తెలిపారు.

చైనా దురాక్రమణ నెదుర్కొనేందుకు మాత్రమే వీటిని ఉపయోగించాలని, పరిశీలకులు దీనిని తప్పుపట్టేచే వీలుండాలని బ్రిటన్—భారత దేశాలు అంగీకరించినట్లు వెల్లడించారు. సామగ్రి అవసరంలేనప్పుడు వాటిని తిరిగి బ్రిటన్ కిప్పివేయాలి. ఇకముందు జరిగేసరఫరాలకు కూడా ఇవేషరతులు వర్తిస్తాయి.

టిబెట్ స్వతంత్ర రాజ్యమే

పాట్నా, నవంబరు 18: స్వతంత్ర టిబెట్ చారిత్రాత్మకమైన వాస్తవిక విషయమని అటి టిబెట్‌కు చేజారిపోయి వున్నదని మాజీ రాష్ట్రపతి డా. రాజేంద్రప్రసాద్ నేడిక్కడ చెల్లడించేశారు.

చైనా పోరాటంలో మనకు విజయం లభిస్తే టిబెట్‌కు స్వాతంత్ర్యాన్ని మరింత చేరువకు తెచ్చినవారమవుతామని వారు చెప్పారు.

భారత - చైనా సరిహద్దు యుద్ధం:

మావో వ్యూహం

టిబెట్ మీద చైనీయుల దండయాత్రకు సిద్ధాంతపరంగా అనేకం ప్రశ్నలకు అవకాశం ఏర్పడింది. యావత్ ప్రపంచానికి ఇవి వరిస్థాయి. మావో ఇలాంటి సర్వకు పూడుకుంటుందని రాజకీయ వేత్తలు అంటారు. విదేశీ వ్యవహారాల పరిశీలకులు మాని ఎవరైనా ముందుగా ఊహించగలిగారా? అన్నది మొదటిప్రశ్న. అంతర్జాతీయ సంబంధాలు అనే సువిశాల రంగంలో, ఎవరు ఎలాంటి సర్వ తీసుకుంటారో తోస్యం చెప్పటం మొత్తమీద వాస్తవమేనా? అన్నది రెండవప్రశ్న.

చైనా నాయకుడు మావో-సె-టుంగ్ వ్యూహరచన గురించీ, ఎత్తులను గురించీ విస్తృతంగా వ్రాశారు. ఉప్పటికీ ఉద్యమం మూలంగా ఆయన సిద్ధాంతాలను అనుసరించే జరుగుతున్నది. కాని ఆయన "అథెంటిక్ థియరీ ఆండ్ ప్రాక్టీస్" అన్న పరిశోధనా గ్రంథంకూడా వ్రాశారు. అందులో ఆయన, సిద్ధాంతానికి ఆచరణలోని రాజకీయాలకు ఉండవలసిన సంబంధాన్ని సూచించారు. స్టాలిన్, లెనిన్, ట్రాట్స్కీ, రాజకీయ వ్యూహరచనకు, ఎత్తులకు సంబంధించిన సమస్యలపై రచనలు చేశారు కాని, సైనిక వ్యవహారాలను గూర్చి, అంతర్జాతీయం గానూ ఆచరణగూర్చి మావో వ్రాసినంత విస్పష్టంగా మరే కమ్యూనిస్టు సిద్ధాంతకర్తలు వ్రాసి ఉండకపోవచ్చు.

ఈ కారణంగా రష్యా నాయకుల రాజకీయ సిద్ధాంతాలకంటే మావో రచనలు విరివిగా ప్రచారంలోకి వచ్చాయి 1928 లో మావో "దీర్ఘకాలికయుద్ధం"

ఫెలిక్స్ గ్రాస్

అన్న శీర్షికతో ఒక వ్యాసం వ్రాశారు. అందులో గెరిల్లా యుద్ధాన్ని గూర్చి (ఇండో-చైనాలో వాలాంగ్ పెంచి అభివృద్ధిచేసిన ఈ వ్యూహాన్ని పరిశీలించి ఉంటే బాగుండేది) ఆయన చెప్పిన వివరాలసంగతి ఎట్లా ఉన్నా, ఆ వ్యాసంలో సూక్ష్మంగా కనిపించే భావం విప్లవీయవ్యవహారాల పరిశోధకులకు ఆసక్తికలిగిస్తుంది. దీర్ఘకాలిక వ్యూహరచనపైన, ఎత్తులపైన మావో అభిప్రాయాలను సూచించే ప్రధానాంశం అందులో ఉంది.

రాజకీయ, సైనిక చర్యల దీర్ఘకాలికత్వాలను వ్యూహం నిర్ణయిస్తుంది; ఆ వ్యూహానికి లోబడి ఏ పరిస్థితి లో ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఎత్తులు నిర్ణయిస్తాయి కాని ఎత్తుల పరమార్థం వ్యూహం యొక్కలను సాధించటమే విస్మరించరాదు. మావో తన గ్రంథంలో అట "దుస్సాహసవిధానాన్ని" ఇటు "దుందుడుకు విధానాన్ని" కూడా వ్యతిరేకించాడు, దీని అర్థం మావో శాంతి కాముకుడైన రాజకీయవేత్త అనికాదు. భారతీయ సైనికులు ఇట్టివలే ఆ సంగతి తెలుసుకున్నారు. ఆయన రూపొందించిన వ్యూహం విప్లవరణాత్మకమూ, విజయవంతమూ అయినదేకాక, అత్యంతపటిష్టమైనది.

పరాకాష్ఠం నంగుకున్న వర్షపోరాటం యుద్ధంగా అభివ్యక్తమవుతుందని మావో అభిప్రాయం. అనవసరమైన ప్రమాదాలు తెచ్చిపెట్టుకొనకుండా ఒక దశనుంచి మరొకదశకు నెమ్మదిగా పురోగమించటమే ఆయన రూపొందించిన వ్యూహం పారాంశం. ప్రధమదశలో కాలూనేందుకు కొంతి ప్రాంతం జయించాలని ఆయన చెబుతాడు. అతరువాత తాత్కాలికంగా యుద్ధవిరమణ జరిగినప్పుడుగాని, మరొక విధంగా పోరాటం నిల్చిపోయినప్పుడుగాని— హిమాలయాలలో శీతాకాలం రాగానే నిల్చిపోయినట్లుగా— సైనిక దళాలను పూర్వప్రదేశాలకు తరలించుకుని పరిస్థితిని పటిష్టం చేసుకోవాలి.

సరియైన సమయం వచ్చినప్పుడు అతరువాతి దశ ప్రారంభం అవుతుంది. అప్పుడూ మొదటి దశలో జరిగినట్లుగానే జరుగుతుంది. వెనువెంటనే మళ్ళీ శక్తిని కూడగట్టుకునేకాలం వస్తుంది. ఈ పురోగమనం ఇట్లా నిలకడగా భద్రంగా సాగుతోంది. హిమాలయాలలోపలి ఎత్తులు త్వరత్వరగా చేపడినా వ్యూహబద్ధమైన పురోగమనం నెమ్మదిగానే సాగుతుంది.

2500 సంవత్సరాలక్రితం చైనా వ్యూహరచనాకౌశలం సున్ త్సూ-టు చెప్పిన సూక్తిని మావో ఉటంకిస్తాడు. "నీ శత్రువు బలం నీ బలం తెలుసుకున్నవాడు నెమ్మదిగా అయిన, సిద్ధాంతాలకు అనుగుణంగా ఎత్తులు చేయగలుగుతాడు" అని సున్ చెప్పాడు. ఈ సూక్తిని అనుసరించే మావో తన శత్రువు ప్రతిఘటన ఎలా ఉంటుందో పరిశీలించడానికి ఇప్పుడు ఉద్యమించాడు.

భారతదేశంమీద చైనీయుల దండయాత్ర, టిబెట్‌మీద వారు జరిపిన దాడితోనే ప్రారంభమైనదని మావో రచనల ఆధారంగా ఊహించటం అసంగతమేమీ కాదు. టిబెట్‌లో తన బలాన్ని పటిష్టం చేసుకుని మావో సమయంకోసం వేచి ఉన్నాడు. ఈలోగా తన రాయబారులద్వారా భారత శత్రువు శాంతియుత సమాలోచనలు సాగిస్తూ, తాను రెండవదశ కార్యక్రమానికి సన్నద్ధుడు అయ్యాడు.

"పర్వత శ్రేణులవద్ద స్థావరాలు ఏర్పాటు చేసుకొనటంవల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటో అందరికీ తెలుసు" అని ఆయన తన గ్రంథంలో వ్రాశారు. నిజానికి ఆయన ప్రత్యక్షంగా వాటిని చూపించాడు. టిబెట్, లడక్, సిక్కిం, భూటానులు సామంతరాల ఏర్పాటుకు చక్కని పర్వతి ప్రాంతాలు. నేపాల్‌కుకూడా ఈ కార్యక్రమాన్నే వర్తింపచేసే అవకాశం కనిపిస్తోందికాని, బహుశః ఆపని తరువాతి దశలో జరుగవచ్చు. ఆయన తలపెట్టిన బృహత్ పథకంలో భారత దేశంమీద దండయాత్రి ఒక భాగం మాత్రమే.

స్టాలిన్ రాజకీయ సిద్ధాంతాలను చైనీక రంగానికి విస్తరింపజేయటమే మావో సిద్ధాంతాల పారాంశం. 1926 లో స్వెర్ద్‌లోవ్‌స్క్ విశ్వవిద్యాలయంలో ఇచ్చిన ఉపన్యాస పరంపరలో స్టాలిన్ తన సిద్ధాంతాన్ని లక్ష్యించాడు.

భవిష్యత్ పర్యవసాన్ని జోస్యం చెప్పటం రెండవ సమస్య ఇది మొదటి దానికంటే క్లిష్టమైనది. అయితే మావో రచనలను క్రమగతిగా పరిశీలించినట్లయితే కొన్ని సూచనలు లభిస్తాయి. చైనా నాయకులు, స్వేచ్ఛా ప్రపంచ నాయకులకూడా వాస్తవికతా వాదులనిఅంటే పరిస్థితిని యథాతథంగా అంగీకరించేవారనీ, తమకోరిక ప్రకారం ఉండాలనుకునేవారు కాదనీ అర్థం. అంగీకరిస్తే కొన్ని సంఘటనలకు అవకాశం ఉంటుంది.

నిర్మాణ సమయంలో ఒకరి విధానం ఎలా ఉంటుందో సూక్ష్మంగా చెప్పవచ్చు. ఉన్న ప్రత్యామ్నాయ మార్గాలలో ఏదో ఒక దానిని "విధాన నిర్ణాయకుడు"— ఈ సందర్భంలో మావో— ఎంచుకుంటాడు. కొన్ని మార్గాలను అనుసరించినట్లయితే విపరీత నష్టం కలుగుతుంది. ఆ ఫలితాలు ఎలాంటివో ఆయనకు వివరించి, మరికొన్ని ఎత్తులను నిరోధించవచ్చు. కాని ఈ పని చెయ్యటంలో, సుక్తిసూక్తిని మననమనసం చేసుకుని "విధాన నిర్ణాయకుని" నడవడిని, అతని బలాన్ని పరిశీలించటం అవసరం.

విధాన నిర్ణాయకుని తాత్విక దృష్టి, విధానం మార్పు చెందుతుంది. ప్రత్యర్థి ఒకసారి ఈ విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించినట్లయితే, ఆయన ఎత్తులను ముందుగా ఊహించవచ్చు. మావో తన వ్యూహాన్ని ఎత్తులను పరీక్షించుకునేందుకు కొరియా ఆగ్నేయ ఆసియా హిమాలయ పర్వతాలు గొప్ప పరిశోధనాగారాలుగా ఉన్నాయి. వీటిని మనం జాగ్రత్తగా పరిశోధించినట్లయితే కొత్త ఎత్తులను నిరోధించవచ్చు.

పరిశోధించటం సైనిక రాజకీయ వ్యవహారాల జిజ్ఞాసువులందరి నిర్ణయాలు చెయ్యటం రాజకీయ వేత్తల కర్తవ్యం. శాంతిని కాపాడాలన్న లక్ష్యసాధనకు ఈ ఉభయపరాలవారు సహకరించి పనిచెయ్యాలి. ప్రపంచ వ్యవహారాల గూర్చి వాస్తవిక దృక్పథంతో ధైర్యంతో వాటిని యథాతథంగా ఎదుర్కోవాలి

-ఎఫ్. ఎస్. ఎస్.]

ఖండసారి పంచదార మిల్లుకు విద్యుత్ సప్లయి

హైదరాబాద్, నవంబరు 18: నిజామాబాదు జిల్లా బోధన్ తాలూకా, దేశాయిపేట గ్రామంలో ఆంధ్రా ఖండసారి మిల్లు రైతులకు విద్యుత్ సరఫరాను ప్రధాన ఇంజినీరు మంజూరు చేశారు. ఇందుకు రు. 33,600 లు ఖర్చు అవుతుందని అంచనా.

మార్కెట్ వివరాలు

హైదరాబాదు

హైదరాబాద్, నవంబర్ 19: శ్రీ కాళ్ళూరు సింగయ్య ఫ్యూచర్స్ బోర్డు, హైదరాబాదు.

1. పత్తిబియ్యం	63/80
2. వేరుశనగ బియ్యం	46/51 49.50
3. [illegible]	55/59
4. [illegible]	50/62/54.50
5. [illegible]	42/50/44.50
6. [illegible]	67/68
7. [illegible]	64/65
8. కుసుమ బియ్యం	60/61
9. [illegible]	63/64
10. [illegible]	61.00
11. [illegible]	50/58
12. [illegible]	40/46
13. [illegible]	35/36
14. [illegible]	165/178
15. కందులు	57/60
16. ఎర్ర కందులు	57/58
17. పెసలు	45/49
18. మినుములు	66/70
19. అలసలు	
20. తనలు	49/50
21. ఉలవలు	34/35.06
22. చిల్లపప్పు	59/64
23. పిట్టు	250/371
24. చింతపండు	80/120
25. ఉల్లిగడ్డ	15/23
26. గోధుమలు	65/75
27. ఎర్ర గోధుమలు	
28. కుక్క గోధుమలు	
29. కుసుమలు	69/71
30. నువ్వులు	100/113
31. ఇలాతి పలుకు చిన్నవి	62/72
32. ఇలాతి పప్పు పెద్దది	100/103
33. ఆముదాలు	60/61.50
34. పత్తి గింజలు	41.00
35. నూనె	17.62
36. పెద్ద కందిపప్పు	80/81
37. చిన్న కందిపప్పు	75/77
38. పెసరపప్పు	98/100
39. తనగ పప్పు	65/67
40. సీర తనగ పప్పు	52/60
41. మినపపప్పు	75.00
42. లంక పప్పు	52/53.50
43. ధనియాలు	60/66.81
44. ఇలాతికాయ	50/65

బంగారు మార్కెట్

హైదరాబాద్, నవంబర్ 19: సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబర్‌బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు 4890.

1. బంగారం	105

డెవలప్‌మెంటు కమీషనర్ ఆఫీసు

(లఘు పరిశ్రమలు)

లఘుపరిశ్రమల సంస్థలలోని దిగువ తెల్పిన వృత్తులకు, జూనియర్ ఫీల్డు ఆఫీసర్లు, మరియు ఇన్‌వెస్టిగేటర్లు కావలెను. జీతం స్కేలు రూ. 325-15-425-ఇబి-20-575 మొదటి ఉద్యోగానికి, రెండవదానికి రు. 210-10-290-15-320-ఇబి-15-425 మరియు కేంద్రప్రభుత్వ రేట్లలో అలవెన్సులు స్థానికులకు తగినట్లుగా అలవెన్సులివ్వబడును. ప్రత్యేక అర్హతగల అభ్యర్థులకు ప్రారంభములో హెచ్చుజీతము లివ్వబడును.

జూనియర్ ఫీల్డ్ ఆఫీసర్లు: 20-మెకానికల్ ఇంజనీరింగ్, ఫౌండ్రీ, హీట్ ట్రీట్‌మెంట్, ఎలక్ట్రోప్లేటింగు, గాజు, చర్మము, చెప్పులు, టిన్ ప్రింటింగు, ఇండస్ట్రియల్ మ్యానేజ్‌మెంట్ మరియు టైరినింగు మరియు ఎకనామిక్ ఇన్‌వెస్టిగేషన్/స్టేటిస్టిక్స్.

ఇన్‌వెస్టిగేటర్స్: 24-మెకానికల్ ఇంజనీరింగు, ఫౌండ్రీ, హీట్ ట్రీట్‌మెంట్, గాజు, చర్మము, చెప్పులు, ఎలక్ట్రోప్లేటింగు, ఎలక్ట్రికల్, కెమికల్, సివిల్ ఇంజనీరింగు మరియు ఆర్టిస్టు.

ఖాళీల సంఖ్య సుమారైనవి. దీనితో పాటు అదనముగా అభ్యర్థులకు ఇక మీద ఖాళీలకై చోటు ఇవ్వబడును.

